


# "ఎర్రటోపి"

చందక రాజా రామమోహనరావు

యస్. పి. బెనర్జీ కుర్చీలో అసహనంగా కూర్చున్నాడు ఆర్టీసి బస్సులో ప్రయాణీకుడిలా. ఫ్రిజ్‌లోంచి వంపుకొని గ్లాసుడు నీళ్లు తాగేడు. అయినా చికాకు తగ్గలేదు.... దానికి కారణం కొద్దిసేపటి క్రితం హోమ్ మినిష్టరుగారి పి.ఎ. నుండి దిగుమతయిన మెసేజే....

హోమ్ మినిష్టరుగారికి విదేశీ బ్యాంకుల్లో సీక్రెట్ ఎక్కౌంటులాగే- స్వదేశంలో బ్రాందీలో నిద్ర పుచ్చి, బట్టతల్లో అక్కడక్కడ మెరుస్తున్న జుత్తు మధ్య వేళ్లు గుచ్చి, బుగ్గలపై గిచ్చి, అసహ్యపు రాజకీయ అలసట నుంచి ఆనందంలోకి లాక్కెళ్లడానికి- సీక్రెట్ ముద్దుగుమ్మ కూడా వుంది. మంత్రిగారికి ఆ కొమ్మపై బోలెడంత ముద్దు. నాలుగుసార్లు గెలిపించి నలభై రెట్లు హోదాను, నాలుగువందల రెట్లు ఆస్తిని పెంచేసిన తన నియోజకవర్గంలోని ప్రజలకంటె కూడా ముద్దు. ఎన్నికల్లో డబ్బులు సప్లయి చేసే చీకటి వ్యాపారులకంటె కూడా ముద్దు. మందును మంచినీటిలా సప్లయి చేసే బ్రాందీ షాపులకంటె కూడా ముద్దు.

ప్రస్తుతం అగ్నిగోళంలా మండిపోతున్న మంత్రివర్యులు పూర్వాశ్రమంలో కొంతకాలం బ్రాకెట్టు కంపెనీ గుమస్తాగా తగలబడ్డారు. ఓపినింగులు క్లోజింగులుచెప్పి చాలా మంది జీవితాలకు క్లోజింగ్ చెప్పేసారు. ఈ పుణ్యకార్యాల్లో భాగంగా ఒకసారి జైలుకు వెళ్లే యోగంలో పడ్డారు... అక్కడే... అక్కడే.... జాతకం మారిపోయే మొదటి టర్నింగువచ్చింది... అదే జైలులో అనసూయమ్మ కంపెనీలో వ్యభిచారం చేస్తూ అరెస్టయిన 'రూపులమ్మ' సాక్షాత్కరించింది. ఆ రాత్రి యిద్దరూ ఒకరినొకరుచూసుకున్నారు. మర్నాడు ఒకరి గురించి ఒకరు ఆలోచించుకున్నారు. ఆ మర్నాడు మనసులు విప్పుకొని మాట్లాడుకున్నారు. విడివిడిగా వెళ్లి నోళ్లు కలిసి బైటకు వచ్చేరు. ఇంకేం,- ఉప్పుకు నిప్పు తోడైంది. త్రాచుపాముకు రెక్కలు కూడా వచ్చినట్టయింది. రూపులమ్మ ఆనాటి నుంచి అతని జీవితాన్ని మార్చేసింది, తనుకూడా మార్చేసుకుంది- అతనితో సారా కొట్టు పెట్టించింది. పక్కనే తను కోడిమాంసం అమ్మింది. మాంసంతోపాటే చాలా చాలా అమ్మింది. సరిగ్గా ఆ సమయంలోనే ఒక పార్టీ నాయకుడిని తన బరిలోకి లాక్కో గలిగింది. ఓట్లు ముష్టెత్తుకోడానికి వచ్చిన ఆ నాయకుడికి బ్యాలెటు పెట్టెలాగ నిండుగా వున్న రూపులమ్మ నచ్చింది. దాని ఎత్తు పల్లాలు యింకా నచ్చాయి. కప్ప కోసం పాములా, ఆకలిగా చూసేడు. అర్థంకాకపోవడాన్కి రూపులమ్మ ఎర్రిది కాదు, అనుభవం పండిన కుర్రది... అతగాడిని తన ఎత్తులు ఎక్కించింది. సల్లాల్లో దొర్లించింది.... అతన్ని ఉక్కిరిబిక్కిరి చేసేసింది... ఆపై ఎంకణ్ణి వెంకటేశ్వరరావుగానూ, ఆపై నాయకుడిగానూ- యింకాపై మంత్రిగానూ మార్చేసింది.... తను కూడా రూపులమ్మ అవతారం చాలించి 'రూపాదేవి'గా వెలిగిపోయింది. నాటు సారా కంపు నుంచి విస్కీ వాసనలు చూపించిన సదరు రూపాదేవిగారి మాట మంత్రిగారికి మంత్రపుష్పంతో సమానం. అలాంటి దేవేరి ముద్దుగా 'కలకత్తాలో క్రికెట్ మ్యాచ్'కు విమానంలో పంపి- మళ్లీ విమానంలోనే దింపు. 'పార్లమెంటుకూ, అసెంబ్లీకి ఒక్కసారే ఎలక్షన్లొచ్చినట్టుగా విమానం సరదా, క్రికెట్టు సరదా జాయింటుగా తీరిపోతుంద'ని కోరేసింది. తోటమాలిని చక్రవర్తిగా చేసిన దేవత "భక్తా! ఒక్క అరటిపండు నైవేద్యం పెట్టరా!" అని అడిగినంత సంబరపడిపోయేడు వెంకటేశ్వరరావు... వెంటనే తన కొలువు కూటకంలో ఉడిగం అనుభవిస్తున్న పోలీసు శాఖను పిలిపించేడు. కలకత్తా విమాన ప్రయాణం, అక్కడ స్టార్ హోటల్లో మకాం అన్నీ ఏర్పాటు చేసెయ్యండి అన్నాడు.... అంత పెద్ద మంత్రిగారు యింత మాత్రం ఖర్చు స్వంతంగా పెట్టుకోలేడా అని మనం ముక్కుమీద వేలేసుకోకూడదు. ప్రజాసేవలో ఉన్నవాళ్లు యాత్రలు చేసినా- పెళ్లిళ్లు చేసినా- మందు కొట్టినా ప్రజల డబ్బుతో మాత్రమే చేయాలి... లేకపోతే ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదం. ప్రజాసేవకు తీరని కళంకం....

బెనర్జీ ఆలోచించేది ఆ విషయం గురించే. తన వృత్తిని అడ్డం పెట్టుకొని అడుక్కు తినడమో- లాక్కు తినడమో తనకు యిష్టం వుండదు. అలా అని మానేద్దామా అంటే అవతల మంత్రిగారు... సాక్షాత్తూ తనున్న శాఖకు అధినేతలు. తను తన వృత్తిలో ఎవరినీ లెక్క చేయకుండా వుండబట్టే- ఏ స్మగ్లింగ్ గ్యాంగ్‌తోనూ సత్సంబంధాలులేకపోవడం వల్లనే, సోషల్ లేదా కల్చరల్ క్లబ్బు పేరుతో ఆడదాన్ని గుడ్డలిప్పించి గెంతించడానికి ఎవరకీ పర్మిషను యివ్వకపోవడం

వల్లనే, ఏ ఎలక్షన్లోనూ తప్పుడు కేసులు పెట్టించి అధికారంలో వున్న వారికి కిట్టని వారిని అరెస్టులు చేయకపోవడం వల్లనే, ఎప్పుడో ఐ.జి. కావాల్సిన తను యస్.పి. గానే వుండిపోయేడు... తనకోసం కాకపో యినా పైవారికోసమైనా అవినీతి తప్పదు అనే కర్మ సిద్ధాంతాన్ని యిటీవలే బలవం తంగా వంట పట్టించుకున్నాడు... లేకపోతే తనకు ఖాకీ బట్టలు పోయి కాషాయ వస్త్రాలు మిగుల్తాయని గ్రహించేడు. అందుకే మంత్రి గారి మక్కువ తీర్చాలనుకున్నాడు. తన క్రింది ఉద్యోగికి ఫోనులో ఒకే ఒక్క ముక్క చెప్పేడు- యిప్పుడు తన మనస్సంతా ప్రశా తంగా వుంది జాతర అయిపోయిన తర్వాత అమ్మవారి గుడిలా....

*** *** ***

"ఏయ్! ఇక్కడేం పని నీకు?" ఆ గద్దింపు కానిస్టేబిల్ ఆశీర్వాదిది.....

నేను.... నేను... బిత్తరపోయిన ఆ అర్భకురాలికి మాటలు సాగలేదు.

అడిగిందానికి సరిగా సమాధానం చెప్ప వేమే దొంగముండా... పొగరా! లాఠీ ఝుళిపించేడు.

దాని చూపులు జాలిగా వున్నాయి. దాని పేగులు ఆకలితో ఖాళీగా వున్నాయ్. చేతిలో చిన్న సంచీ.. బాగా ముడతలు పడిపోయి వుంది దాని శరీరంలాగే.

"నేను అడుక్కు తినేదాన్ని బాబు"

అది చెప్పకుండానే ఎవరికైనా తెలు స్తుంది.... ఈ విషయాన్ని కాంగ్రెస్ వాళ్లు చెప్పినాసరే- తెలుగుదేశం వాళ్లయినా ఒప్పు కొని తీరాల్సిందే...

అయితే, యిలా నాలుగు రోడ్ల కూడ లిలో అడుక్కుని న్యూసెన్సు చేస్తావా?

"మారు మూలల్లో అడుక్కుంటే ఎవ రేస్తారు బాబూ!"

"అమ్మ ముండా! ఎంత తలబిరుసే నీకు? పోలీసోడికే ఎదురు చెప్తావా? నడి రోడ్డులో ఒంటిమీద జాకెట్టు లేకుండా జనా నికి ఒళ్లంతా సర్కస్‌లా చూపిస్తూ వాళ్ల మరెచ్చగొడ్తే నీ చూపుల్లో పడి, వెజలు కార్లు, మోటారుసైకిళ్లు యాక్సిడెంటులు చేసేస్తే, అమ్మ బాబోయ్, రక్తం, ఆసు పత్రులు, శవాలు, పోష్టుమార్టాలు, కోర్టులు, లావాదేవీలు, అమ్మ ముండా! నీ వల్ల మొత్తం దేశానికే పెద్ద ప్రెమాదంగదే...

పద స్టేషనుకు...."

"బాబ్బాబు! దండవెడ్తాను. నన్నేమీ జేయకండి. కూటికే లేనోళ్లం. ఒంటి నిండా గుడ్డలెలా వత్తాయ్?" యమ ధర్మరాజును సావిత్రిలా బ్రతిమాలుకుంది.


"నోర్మయ్యవే బరాచోర్ ముండా! నీలాంటి దాన్నిలా వదిలేత్తే మన జాతి పరువు పబ్లిగ్గా మంటకలిసిపోద్ది. నీ సంగతి... యిక్కడ కాదు, లాకప్పులోగాని తేల్దు. రా..." చేప ఎరను పట్టుకున్నట్టుగా దాని జుత్తు పట్టుకున్నాడు.

"మీకు దండవెడ్తాను. టేషన్‌కెల్లేవని తెలిత్తే మా మావ నన్నేలుకోడు. మీకు పున్నె ముంటాది". వీధిల్లో అడుక్కున్న చిల్లర మొత్తం బొడ్లోంచి తీసి చేతిలో పెట్టి మరీ వేడుకుంది.

"అదీ... అలారా దార్లోకి.... ఈసారి కొదిలేత్తన్నాను... మళ్లీ యిలా సెంటర్లో కనపడ్డావా నీ సెంటర్ చూసి లారీతో పొడు త్తాను... పో..." రెండుసార్లు హెచ్చరించి మూడుసార్లు చిల్లర లెక్కెట్టుకొని ముష్టిదాన్ని కనికరించి వదిలేసి హుషారుగా వెళ్లిపోయేడు కానిస్టేబిలు ఆశీర్వాదం.

*** *** **

అతను నెమ్మదిగా నడుస్తున్నాడు. అతని కళ్లు దేనికోసమో వెతుకుతున్నట్టుగా వున్నాయ్... అప్పుడప్పుడా చేతిలో రహస్యంగా దాచుకున్న కత్తికేసి చూసుకుంటున్నాడు. దారిని పోయే వాళ్లకేసి ఓరగానూ, తాపీగా నిల్చున్న- కూర్చున్న జనంకేసి తదేకంగానూ చూస్తున్నాడు... అతని చూపు ఒకచోట నిలిచింది. నిలిచిన చోట ఒక ధర్మస త్రముంది. సత్రం అరుగు మీద ఒకతను కూర్చుని వున్నాడు. అతని చూపులుకరె క్టుగా అక్కడ ఆగిపోయేయి. కూర్చున్నవాడి జుట్టు బాగా పెరిగి వుంది భారతదేశం అప్పుల్లా. గెడ్డం కూడా పోటీపడి పెరిగి పోయింది దేశంలో అవినీతిలా. తనక్కావ లసిందిసరిగా అలాంటివాడే. తన అన్వేషణ ఫలించినందుకు తృప్తిగా నవ్వుకున్నాడు. చేత్తో కత్తిని ఒకసారి పరీక్షించేడు. మంచి పదు నుగా వుంది. పల్లె పడుచులా కసకసలా డుతోంది. మామూళ్ల కోసం సేల్సు టాక్స్



## ఎర్రటోపి

వాళ్లల్లా నాలుక చాచుకొనివుంది. ఇప్పటికే పది, పదిహేనుచోట్ల వీరవిహారం చేసి రక్తం రుచి చూచిన ఆ కత్తిని మరోసారి ప్రేమగా చూసుకున్నాడు... నెమ్మదిగా సత్రంవైపు అడుగు వేయబోయేడు... ఇంతలో భుజం మీద ఏదో బరువైన చెయ్యి పడింది. వేసే అడుగు వెనక్కి తగ్గింది. కను చివర్లోంచి చూసేడు. ఆ చెయ్యి ఒక ఖాకీ షార్ట్‌దని గ్రహించేసరికి తత్తరపడ్డాడు.

"ఇందాకట్నుంచి నిన్ను చూస్తున్నాను. నీ ప్రవర్తన మొత్తం అనుమానంగా వుంది. ఎవర్ నువ్వు?" ప్రశ్నించేడు హెడ్ కానిస్టేబుల్ రామానుజాచారి. అతను పంగనామాలు పెట్టుకున్న పెద్ద పులిలా వున్నాడు. కాషాయ గుడ్డలేసుకున్న దెయ్యంలావున్నాడు.

"మాది పక్క పల్లెటూరండి.. టవున్లో బతుకుదామని వొచ్చేను..." జడ్జీగారి ముందు జూనియర్ ప్లీడర్లా చాలావినయంగా చెప్పాడు.

"ఏరోయ్! నా ముఖానికి నామాలున్నాయని చెవుల్లో పూలు కూడా వున్నాయనుకుంటున్నావా? నువ్వేదో కథ చెప్పేస్తే నమ్ముతాననుకుంటా- నిజం చెప్పు వెధవా... ఇదేంట్రో... బాబోయ్... చేతిలో కత్తి. మారణాయుధం."



ముక్కుకి కాడా మళ్లీ పేసనే...
చెవులకి జూకాలు మళ్లీ పేసనే...
అంటున్న రమాప్రభ

(58 వ పేజీ చూడండి)

"ఇది మారణాయుధం కాదండి గెడ్డం గీసే ఆయుధం. ఈ వూళ్లో బ్రతుకుతెరువు కోసం వచ్చేనండి."

"చంపేస్తాను రాస్కెల్! నిజం చెప్పు... ఈ కత్తితో ఎవర్ని మర్డర్ చేయాలనుకుంటున్నావ్?"


"మర్డర్లా! అమ్మ బాబోయ్... నాకు గెడ్డాలు చేయడం మాత్రమే వొచ్చండి."

"ఏరా! ఇంకా నన్ను ఎర్రోణ్ణి చేద్దామనే, ఈ కత్తి... బాప్‌రే... నువ్వు పంజాబ్ నుంచి వచ్చిన టెర్రరిస్టువో- అడవుల్లోంచి వచ్చిన నక్సలైటువో... నీ సంగతి తేల్చుకోవాల్సిందే పద స్టేషనుకు." ఉరిమేడు హెడ్.

"అయ్యో! నా కర్మగాలి మీకు ఎదురుబడ్డాను. ఇదుగో... పొద్దుట్నుంచి గెడ్డాలు చేసి... చేసి... సంపాదించేను. ఉంచుకోండి. నన్ను వదిలెయ్యండి". జేబులో వున్నది మొత్తం తీసి పూజారి దేవుడికి నైవేద్యం పెట్టినట్టు చేతిలో పెట్టేడు... ఈసారికి వదిలేస్తున్నాను.... బ్రతికిపోయేవు... ఫో...డబ్బులు జాగ్రత్తగాజేబులోకి తోసుకొని వేట సాగిస్తూ వెళ్లిపోయేడు రామానుజాచారి.

** *** *** **

ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ హఠాత్తుగా తన లాడ్జింగు మీద రైడ్ చేసేసరికి చంద్రరావుకు చాలా కోపమొచ్చింది. అంతకు మించి దుఃఖం కూడా వచ్చింది. తన లాడ్జిలో చాటుమాటు నిర్వాకాలు జరుగుతున్న మాట యీ దేశంలో ప్రజలకి తిండున్నా లేకపోయినా ఓటు మాత్రం వుండాలన్నంత పచ్చి నిజం... అందుకేగా ప్రతీనెలా ఫస్టు తారీఖుల్లా స్టేష

జీవితంలోని ఉద్రిక్తతలు
మిమ్మల్ని మందగొడిగా
చేస్తున్నాయా?

జీవితం కష్టమైంది. పనిలో ఉద్రిక్తత. ఇంట్లో సమస్యలు. నీ శరీరానికి హాని కల్పించే విధంగా మనసును మలుస్తాయి. దీనితో నిస్పృహతో కూడిన మందగొడితనం, నిర్వీర్యం, మానసికంగా, శారీరికంగా అలసట, నిస్సత్తువ సంక్రమిస్తాయి. కాని ఇప్పుడు ఈ సమస్యలన్నిటికి గట్టి మందు ఉంది. "వైద్యనాథ్- విటా-ఎక్స్". కేవలం రోజూ రెండు మాత్రలు వేసుకోండి. మిమ్మల్ని చూసుకుని మీరే ఆశ్చర్యపడతారు.




బైద్యనాథ్ విటా-ఎక్స్
మరీమరీ చురుకుదనానికీ-శక్తికీ.

అన్ని ప్రముఖ మందుల షాపులలో దొరుకుతుంది

B/VITA/ IT.

నుకు ఇవ్వాల్సిన మామూలు తిరుపతి హుండీలో వేసినట్లు వేస్తున్నది... నిన్ననేగా ఇన్‌స్టాల్‌మెంటు కట్టింది. మళ్లీ యీవేళ రైడింగా... దేనికైనా ఒక పద్ధతుండొద్దూ... దొంగోడైతే మాత్రం... రాత్రి కన్నంవేసిన యింటికి మర్నాడే వెళతాడా? ఆ మాటే పైకి కూడా అన్నాడు చంద్రరావు.

దాంతో ఎస్సయిగార్కి చిర్రెక్కిపోయింది.. తన నెత్తి మీద టోపీ... చేతిలో కర్ర- ఖాకీ బట్టలు. యివేమీ చూసుకోకుండా ఎంత మామూళ్లిస్తే మాత్రం, అంతయిదా... పాలుపోసి పెంచితే మాత్రం త్రాచుపాము నోట్లో వేలెట్టడమేనా? వీణ్ణో పట్టు పట్టాలి అనుకున్నాడు యస్సయి ప్రసాద్.

నాయకులు వేయాలనుకుంటే టోపీలకు కరువా? ఖాకీ బట్టలు తల్చుకుంటే కేసులు కరువా?

చంద్రరావ్వూ... నీ బోడి మామూళ్లు మాకేం అక్కర్లేదు... రెండునెల్ల క్రితం యీ లాడ్జిలో ఒకమ్మాయి చచ్చిపోయింది...ఆ విషయం మాట్లాడాలి... అందుకే వొచ్చింది.

"ఆ అమ్మాయి వురేసుకుంది... అయినా ఆ విషయంలో మీ మామూలు అప్పుడే యిచ్చేం కదా!" ఈసారి చంద్రరావులో కాస్త ఆందోళన, ఆశ్చర్యం చోటు చేసుకున్నాయ్.

"అది మామూలు ఆత్మహత్య అనుకున్నాం... నువ్విచ్చిన దాంతో సరిపెట్టుకన్నాం. కాని అది చావు కాదని- చంపబడిందని అందులోనూ రేప్ చేయబడి మరీ చంపబడిందని మా డిపార్టుమెంటుకు కొత్తగా తెలిసింది. దాని గురించి మాట్లాడాలి. స్టేషనుకురా." దక్షిణాఫ్రికాలో నల్లవాడిని ఆజ్ఞాపించే తెల్లవాడిలా హుంకరించేడు డిపార్టుమెంటు అనే పదాన్ని ఒత్తిపలికి....

స్టేషనుకెళ్లడం చంద్రరావుకిష్టం లేదు. అసలు యింతసేపు పోలీసులు తన లాడ్జిలో నిల్చోవడమే తన వ్యాపారానికి నష్టం... అందుకే స్టేషనుకెళ్లకుండా వుండాలంటే ఏం చెయ్యాలో చంద్రరావుకు తెలుసు. రాత్రి తన పార్టీలో తిన్న కోడిపలావ్ పూర్తిగా అరక్కుండానే- విస్కీ గొంతు దాటకుండానే మళ్లీ తన పైకి యస్సయి వచ్చేడంటే ఎందుకొచ్చాడో అతనికి తెలుసు. ఓటులు సొరుగులో చెయ్యి పెట్టేడు. ఆ చేయిని యస్సయిగారి జేబులోకి నొప్పి కలగకుండా జాగ్రత్తగా తోశాడు. నవ్వుకుంటా యస్సయి వెళ్లిపోయేడు... గండం గడిచి చంద్రరావు బ్రతికిపోయేడు.

*** *** ***

"ఏవయ్యోయ్! కడుపుతో వున్న నీ కూతురికి కోడి కూర కావాలట... అట్రా..."

"నోర్ముయ్యివే... క్రికెట్ పోటీలు రెండ్రోజులే వున్నాయ్... నీకు మాంసం కావాలా?" పెళ్లాన్ని విసుక్కున్నాడు కానిస్టేబుల్ ఆశీర్వాదం....

"ఏవండీ! మందులైపోయేయి. రాత్రి బాగా దగ్గొచ్చింది. మందులు తీసుకురండి."

"చాల్లే ఊర్కో. ముందు క్రికెట్టు... తర్వాతే మందులు". తన క్యాన్సరు భార్యను మందలించేడు హెడ్ కానిస్టేబిల్ రామానుజాచారి.

"ఏమండీ. ఎల్లుండి నా పుట్టిన్రోజు. కొత్త చీరె తేరూ?" ఎస్సయి ప్రసాద్ కొత్త పెళ్లాం (కొత్తగా పెళ్లయింది) తొలి కోరిక కోరింది మొగుణ్ణి.

"సారీ డార్లింగ్... ఎల్లుండే క్రికెట్ మ్యాచ్... నీ చీర తర్వాత..." హడావిడిగా వెళ్లిపోయేడు ఎస్సయి ప్రసాద్....

ఆ రాత్రికి రాత్రి యస్.పి. ఆధ్వర్యంలో మూడు క్లబ్బుల మీద దాడి జరిగింది... మళయాళం పేరుతో ఎక్కడెక్కడివో బూతు బొమ్మలు అతికించి ప్రదర్శించే నాలుగు థియేటర్లపై పోలీసుల బూట్ల చప్పుళ్లు వినిపించేయి. ఏడెనిమిది వ్యభిచార గృహాలపై లారీలు విరుచుకుపడ్డాయ్....

ఆ మర్నాడు ఎంచక్కా మంత్రిగారి అనుంగు ఆడవారు విమానం ఎక్కేసి క్రికెట్టు ఆటకోసం చెక్కేసారు. ●


# Discover: the land of a thousand suns.




Branch Office: Srinidhi Complex, 86,Sarojinidevi Road, Post Box No.1670, Secunderabad-500 003. Ph: 847270/ 843680/847090